**విలేకరులు కావలెను**

**మనవార్త దినపత్రిక లో పనిచేయుటకు విలేకరులు కావలెను**

తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల వారిగా మండల స్థాయి రిపోర్టర్లు కావలెను

**Cell: 9247819181**
**8309605189**



TITLE Code TEL TEL12230

# మన వార్త

ప్రజాగళానికి అక్షర రూపం

MANA VAARTHA






హైదరాబాద్,కరీంనగర్,పెద్దపల్లి,రాజన్న సిరిసిల్ల    మంగళవారం 12 నవంబర్ 2024    పేజీలు :5 వెల : 2.00


### ఫాంహౌసుల్లో డ్రగ్స్ తీసుకునే వారు మనకు ఆదర్శమా

## బీఆర్ఎస్ పాలనపై సీఎం నిప్పులు




**మన వార్త** రవాణా శాఖలో ఏఎంవీఐలుగా ఉద్యోగం పొందినవారికి సోమవారం నాడు సీఎం రేవంత్, మంత్రి పొన్నం ప్రభాకర్ నియామక పత్రాలు అందజేశారు. ఫాంహౌసుల్లో డ్రగ్స్ తీసుకునే వారు మనకు ఆదర్శమా' అని సీఎం రేవంత్ బీఆర్ఎస్‌కు పరోక్షంగా చురకలంటించారు. ఖైరతాబాద్ రవాణా శాఖ కార్యాలయంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో సీఎం రేవంత్ బీఆర్ఎస్‌పై మండిపడ్డారు. ఉద్యోగాల కోసం నిరుద్యోగులు ప్రత్యేక తెలంగాణ ఉద్యమం బాట పట్టారని గుర్తుచేశారు. 10 ఏండ్ల బీఆర్ఎస్ పాలనలో నిరుద్యోగులను పట్టించుకోలేదని సీఎం ఆరోపించారు. కేవలం కేసీఆర్ కుటుంబానికే ఉద్యోగాలు వచ్చాయని ఎద్దేవా చేశారు. నిరుద్యోగులను కేసీఆర్ నమ్మించి గొంతుకోశారని సీఎం ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారంలోకి రాకముందే ఉద్యోగ భర్తీలు చేస్తామని చెప్పామని, ప్రభుత్వంలో ఉన్న ఖాళీలను భర్తీ చేస్తున్నామని సీఎం రేవంత్ వివరించారు. గ్రూప్ 1 సహా అన్ని శాఖల్లో ఉద్యోగాల భర్తీ చేస్తున్నామని ఉద్యోగ నియామకాలను సీఎం గుర్తుచేశారు. గత సర్కార్ పెద్దలు నిరుద్యోగుల గురించి ఆలోచన చేయలేదని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో 50 వేల ఉద్యోగ నియామక పత్రాలు అందించామని సీఎం తెలిపారు. ఉద్యోగ నియామకాల ప్రక్రియ త్వరగా చేపట్టేలా పర్యవేక్షించానని చెప్పారు. నిరుద్యోగులకు నియామక పత్రాలు అందించడం తనకు సంతృప్తిని ఇస్తుందని సీఎం చెప్పారు. నిరుద్యోగుల ఉద్యమాలకు కాంగ్రెస్ అండగా నిలబడిందని గుర్తుచేశారు. డ్రగ్స్ పై కఠినంగా వ్యవహరిస్తామని, సరిహద్దుల్లో కఠినంగా వ్యవహరించాల్సింది వెహికల్ ఇన్‌స్పెక్టర్లేనని సీఎం రేవంత్ చెప్పారు. డ్రగ్స్ సప్లై చేయాలంటే వెన్నులో వణుకు పుట్టాలని సీఎం హెచ్చరించారు. విద్యనే తెలంగాణ సమాజాన్ని మార్చేస్తుందని, 10 ఏండ్లలో ఒక్క రెసిడెన్సియల్ స్కూల్ కట్టలేదని బీఆర్ఎస్ పాలనపై సీఎం నిప్పులు చెరిగారు. కొందరు దివాళీని చిచ్చుబుడ్లకు బదులు సారా బుడ్లతో చేసుకున్నారని సీఎం వ్యాఖ్యానించారు. మూసీ ప్రక్షాళన ఆగదని, కాలుష్యం నుంచి ప్రజలను రక్షించుకోవాని చెప్పారు. చట్టం అందరికీ సమానంగా ఉండాలని ఏఎంవీఐలుగా ఉద్యోగం పొందినవారికి సీఎం సూచించారు.

### ఆర్మూర్ లో ఉద్రిక్తత.. పుట్ పాత్ పై ఆక్రమణల తొలగింపు

## నిర్వాహకుల ఆగ్రహం..




**మన వార్త** నిజామాబాద్ జిల్లా ఆర్మూర్ లో ఉద్రిక్తత చోటు చేసుకుంది. ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో పుట్ పాత్ పై ఆక్రమణలు ఆర్మూర్ పట్టణంలో ఉద్రిక్తత. పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ ఎదురుగా ఉన్న ఆక్రమణ దుకాణాలను తొలగించేందుకు మునిసిపల్ సిబ్బంది వెళ్లగా నిర్వాహకులు అడ్డుకున్నారు. ఎలాంటి సమాచారం లేకుండా షాపులు తొలగిస్తున్నారంటూ ఆందోళన వ్యక్తం చేస్తున్నారు పండ్ల వ్యాపారులు. మునిసిపల్ సిబ్బందికి, వ్యాపారులకు మధ్య వాగ్వాదం చోటు చేసుకోవడం ఉద్రిక్తతకు దారి తీసింది. విషయం తెలుసుకున్న సీఐ సంఘటనాస్థలానికి చేరుకొని సంఘటన స్థలానికి చేరుకున్న సిఐ పరిస్థితిని అదుపులోకి తెచ్చారు. అనంతరం పోలీస్ బందోబస్తు మధ్య ఆక్రమణల తొలగింపు కొనసాగించారు.

### వికారాబాద్ కలెక్టర్ కారుపై రాళ్ళ దాడి..




**మన వార్త** వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ కారుపై లగచర్ల గ్రామస్థులు రాళ్లు విసిరారు. ఫార్మా విలేజ్ కోసం భూములు ఇచ్చే రైతులతో చర్చించేందుకు స్థానిక తహసీల్దారుతో కలిసి కలెక్టర్ ఆ గ్రామానికి వచ్చారు. ఈ సమయంలో రైతులు వారి కారుపై రాళ్లతో దాడి చేశారు. ఫార్మా విలేజ్ భూసేకరణలో భాగంగా రైతులతో చర్చించేందుకు వారు వచ్చారు. లగచర్ల గ్రామానికి రెండు కిలోమీటర్ల దూరంలో అధికారులు గ్రామసభను పెట్టారు. గ్రామసభ వద్ద భారీగా పోలీసులను మోహరించారు. ఊరి బయట చర్చలకు ఏర్పాట్లు చేయడంపై రైతులు అభ్యంతరం వ్యక్తం చేశారు. కలెక్టర్తో చర్చకు గ్రామం వెలుపల ఏర్పాటు చేసిన గ్రామసభకు రైతులు గైర్హాజరయ్యారు. గ్రామసభ వద్ద ఇద్దరు రైతులు అభ్యంతరం వ్యక్తం చేశారు. దీంతో కలెక్టర్ గ్రామానికి వెళ్లారు. కలెక్టర్ గ్రామానికి రాగానే రైతులు ఆయనకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. కలెక్టర్ ప్రతీక్ జైన్ వెనక్కి వెళ్లాలని కారుపై రాళు విసిరారు. దీంతో కారు అద్దాలు పగిలాయి.

## లారీ కింద పడ్డ యువతి

### మానవత్వాన్ని చాటుకున్న కేంద్ర మంత్రి





**మన వార్త** తెలంగాణ బీజేపీ మాజీ అధ్యక్షుడు, కేంద్ర మంత్రి బండి సంజయ్ మానవత్వాన్ని చాటుకున్నారు. లారీ కింద ఇరుక్కుని ప్రాణాపాయ స్థితిలో ఉన్న యువతిని తన వంతు ప్రయత్నం చేసి కాపాడారు. హుజురాబాద్ నియోజకవర్గం సింగాపూరం సమీపంలో ఓ యువతి రోడ్డు ప్రమాదానికి గురై లారీ కింద ఇరుక్కుపోయింది. అదే సమయంలో ములుగు పర్యటనకు వెళ్తున్న బండి సంజయ్.. ఈ ప్రమాదాన్ని గుర్తించి హుటాహుటిన తన వాహనాన్ని ఆపించి ఆ యువతిని కాపాడడానికి సిద్ధమయ్యారు. అటువైపు వెళుతున్న లారీలను ఆపి జాకీలు, కత్తెర తెప్పించి స్థానికుల సహాయంతో ఆమెను రక్షించారు. లారీ టైర్ కింద ఆమె డ్రెస్, జుట్టు ఇరుక్కోవడంతో వాటిని కత్తిరించి యువతిని బయటకు తీశారు స్థానికులు. అనంతరం గాయాలపాలైన యువతిని కరీంనగర్లోని లైఫ్ లైన్ ప్రైవేట్ ఆసుపత్రికి పంపి.. చికిత్సకు అయ్యే ఖర్చును తానే చెల్లిస్తానని ఆసుపత్రి వైద్యులకు చెప్పారు. కాగా.. లారీ కింద ఇరుకున్న మానకొండూర్ మండలం ఖెల్లడ గ్రామానికి చెందిన యువతిని దివ్య శ్రీగా గుర్తించారు.

## మణిపూర్‌లో భారీ ఎన్‌కౌంటర్..11 మంది కుకీ ఉగ్రవాదులు హతం



**మన వార్త** మణిపూర్ జిరిబమ్‌లో సోమవారం(నవంబర్ 11) భారీ ఎన్‌కౌంటర్ జరిగింది. ఈ ఎన్‌కౌంటర్‌లో 11 మంది అనుమానిత కుకీ ఉగ్రవాదులు హతమయ్యారు. ఉగ్రవాదులతో జరిగిన ఎదురు కాల్పుల్లో పలువురు సీఆర్పీఎఫ్ జవాన్లు కూడా గాయపడ్డట్లు తెలుస్తోంది. కుకీ మిలిటెంట్లుగా అనుమానిస్తున్న కొందరు సోమవారం జిరిబమ్ పోలీస్‌స్టేషన్‌పై దాడికి ప్రయత్నించినప్పుడు ఈ ఎన్‌కౌంటర్ జరిగింది. ఉగ్రవాదులు పోలీస్‌స్టేషన్ పక్కనే ఉన్న రిలీఫ్ క్యాంపును టార్గెట్ చేసినట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. కాగా, మణిపూర్‌లో గతేడాది జరిగిన అల్లర్లలో జిరిబమ్ పోలీస్‌స్టేషన్‌కు ఉగ్రవాదులు పలుమార్లు టార్గెట్ చేసి దాడి చేయడం గమనార్హం.


మన వార్త
ప్రజాగళానికి అక్షర రూపం
MANA VAARTHA

epaper
చదవడానికి QR కోడ్‌ను స్కాన్ చేయండి
http://manavaartha.net

MANA VAARTHA


## గ్యారేజీకి గ్యారెంటీలు




**మన వార్త** ఆరు గ్యారెంటీల పేరుతో తెలంగాణ ప్రజలను మోసగించింది చాలక మహారాష్ట్రలో కూడా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అబద్ధాల చిట్టా విప్పారని మాజీ మంత్రి హరీశ్‌రావు మండిపడ్డారు. మహారాష్ట్ర ప్రజలను కూడా మభ్యపెడుతున్నారని భగ్గుమన్నారు. వంద రోజుల్లో ఆరు గ్యారెంటీలు అమలు చేస్తామని బాండ్ పేపర్ రాసిచ్చారని, దాదాపు ఏడాది (335 రోజులు) అవుతున్నా ఒక్కటీ సరిగా దిక్కులేదని మండిపడ్డారు. 'గెలిచేదాకా గ్యారెంటీలు.. గెలిచిన తర్వాత గ్యారెంటీలు గ్యారేజీకి పోయినయ్' అని దెప్పిపొడిచారు. రాష్ట్రంలో రోడ్ల మీద కనిపిస్తున్న వడ్ల కుప్పలే రేవంత్‌రెడ్డి అసమర్థ పాలనకు నిదర్శనమని విమర్శించారు. మహారాష్ట్రకు డబ్బుల మూటలు పంపడంలో ఉన్న శ్రద్ధ వడ్లు కొనడంలో రేవంత్‌రెడ్డికి లేదని చురకలంటించారు. తెలంగాణలో యువతకు ఉద్యోగాలు కల్పించినట్టు, రూ. 2 లక్షల రైతు రుణమాఫీ చేసినట్టు మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో రేవంత్‌రెడ్డి చెప్పడం సిగ్గుచేటని మండిపడ్డారు. 'అభయహస్తంలో మొదటి హామీ మహిళకు రూ. 2500 ఒక్కరికైనా ఇచ్చారా? మొదటి హామీకే దికేలేదుగాని, మహారాష్ట్రలో కాంగ్రెస్ నేతలు కోతలు కోస్తున్నరు' అని దుయ్యబట్టారు. ఏ హామీలు అమలు చేశారో బహిరంగంగా చర్చిద్దామని సవాల్ చేశారు. తెలంగాణభవన్‌లో ఆదివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ తెలంగాణతోపాటు మహారాష్ట్ర ప్రజలకు కూడా వాస్తవాలు చెప్పాలనే ఉద్దేశంతోనే తాను ప్రెస్‌మీట్ పెట్టినట్టు పేర్కొన్నారు.

## దాచారంలో వడ్ల కొనుగోలు కేంద్రం ప్రారంభం



**గజ్వేల్ నవంబర్ 11(మన వార్త ప్రతినిధి జీ మురళి)**
సిద్దిపేట జిల్లా గజ్వేల్ మండలం దాచారం గ్రామంలో సోమవారం వడ్ల కొనుగోలు కేంద్రం గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నరేందర్ రెడ్డి, వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్,గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ చైర్మన్ భాస్కర్ వ్యవసాయ అధికారులు స్థానిక నాయకులతో కలిసి ప్రారంభించారు అనంతరం వారు మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వడ్ల కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని,కాంగ్రెస్ పార్టీ ప్రజల పార్టీ అని ప్రజా సంక్షేమమే రేవంత్ రెడ్డి సర్కార్ ధ్యేయం అని సన్న వడ్లకి 500 బోనస్ ఇస్తుందని అన్నారు ఈ కార్యక్రమంలో గజ్వేల్ ప్రజ్ఞాపూర్ పట్టణ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి నక్క రాములు గౌడ్,నాయకులు సుభాష్ చంద్రబోస్,గంగిశెట్టి రాజు, గుంటుకు శ్రీనివాస్, గాడిపల్లి శ్రీనివాస్, అజ్గర్, రామచంద్ర రెడ్డి, చెన్నా రెడ్డి, వెంకట్ రెడ్డి,పర్వతాలు,గోపాల్ రెడ్డి,సురేష్,రమేష్,యాదగిరి గౌడ్,తుమ్మ రాములు, వ్యవసాయ అధికారులు,కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## వేములవాడలో మూడు రోజులపాటు కటింగ్ షాపులు బంద్




**వేములవాడ నవంబర్ 11 ( మన వార్త ప్రతినిధి దెబ్బేటి ప్రవీణ్ )**
వేములవాడ పట్టణంలో మూడు రోజులపాటు కటింగ్ షాపులను మూసివేస్తున్నట్లు నాయి బ్రాహ్మణ కులస్తులు సోమవారం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టణంలో మంగలి కులానికి చెందిన వ్యక్తి కాకుండా, వేరే కులానికి చెందిన వ్యక్తి కార్పొరేట్ స్థాయిలో కటింగ్ షాపును నెలకొల్పడాన్ని నిరసిస్తూ మూడు రోజులపాటు వివిధ పద్ధతుల్లో నిరసన కార్యక్రమాలు తెలియజేస్తున్నట్లు, కార్పొరేట్ స్థాయిలో కటింగ్ షాప్ నెలకొల్పడంతో మా వ్యాపారాలు దెబ్బ తినే ప్రమాదం ఉందని, ఈ నిరసన కార్యక్రమాల్లో జిల్లా, రాష్ట్ర స్థాయి నాయకులు పాల్గొంటున్నట్లు కులస్తులు తెలిపారు. దీనిపై స్థానిక ఎమ్మెల్యే స్పందించి నాయి బ్రాహ్మణ కులస్తులకు న్యాయం చేయాలని, లేనియెడల న్యాయం జరిగే నిరసన కార్యక్రమాలు కొనసాగుతూనే ఉంటాయని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు గడ్డం నవీన్,ఉపాధ్యక్షులు సారంపల్లి సంతోష్, ఇన్నారం రమేష్,ప్రధాన కార్యదర్శి గంగిపల్లి చిరంజీవి, ఉప కార్యదర్శి అమృతా అనిల్, కో కార్యదర్శి వెలిచాల శ్రీకాంత్, భూమేష్, గడ్డం తిరుపతి, కళ్యాణం లక్ష్మణ్, కోత్వాల్ నరసింహులు, సూత్రం శ్రీనివాస్,గంగిపల్లి రవి, ఇన్నారం మహేష్, గడ్డం రాజు, వెలిచాల శ్రీధర్, కంది సుదర్శన్, తంగడిపల్లి భూమేష్, తంగదపెల్లి శ్రీనివాస్, ఇన్నారం ప్రశాంత్ తదితరులున్నారు.

## సీఎం సహాయనిధితో నిరుపేదలకు ఆర్థిక భరోసా

**-పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి...**
**జగిత్యాల, నవంబర్ 11 (మన వార్తా ప్రతినిధి సాకేత)**
సీఎం సహాయనిధితో నిరుపేదలకు ఆర్థిక భరోసా కల్పిస్తుందని,అలాగే ఆరోగ్యశ్రీ సేవలను పొందడం ప్రజలు హక్కుగా భావించాలని మాజీ మంత్రి, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు, పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి అన్నారు. జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఇందిరా భవన్ లో సోమవారం రాయికల్ మండల కేంద్రంలో 102 మందికి రు.48.21లక్షలు చెక్కులు, సారంగాపూర్, బీర్ పూర్ మండలాలకు చెందిన 104 మందికి రు.57.18 లక్షలు మొత్తం రు.1కోటి 5 లక్షల విలువైన సీఎం సహాయ నిధి చెక్కులను లబ్ధిదారులకు జీవన్ రెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ తాటి పర్తి జీవన్ రెడ్డి మాట్లాడుతూ నిరుపేదలకు ఉచితంగా కార్పొరేట్ స్థాయిలో వైద్య సేవలు అందించేందుకు ప్రపంచంలో ఎక్కడా లేని విధంగా దివంగత ముఖ్యమంత్రి వై ఎస్ రాజశేఖర్ రెడ్డి ఆరోగ్య శ్రీ పథకాన్ని ప్రవేశపెట్టారని ఆయన గుర్తు చేశారు. ఆరోగ్యశ్రీ లో ఉచిత వైద్య సేవలను 5 లక్షల నుండి రు.10 లక్షలు పెంచారని, ప్రజలు ఆరోగ్యశ్రీ కింద ఉచితంగా వైద్య సేవలు పొందాలని,అలాగే ప్రజలు ఆరోగ్య శ్రీ వైద్య సేవలు వినియోగించుకోవడం హక్కుగా భావించాలన్నారు. ఆరోగ్య శ్రీలేని వైద్య సేవలకోసం నిరుపేదలకు ఆర్థికంగా తోడుగా నిలిచేందుకు సీఎం సహాయనిది ఆర్థిక భరోసా కల్పిస్తుందన్నారు. విద్య వైద్యం ఉచితం ఇవ్వాలి అనేది ప్రభుత్వ బాధ్యత అని పేర్కొన్నారు. ప్రజలకు అన్ని వేళలా అందుబాటు లో ఉండి సేవలు అందిస్తానని హామీ ఇచ్చారు. ఎవరికి ఏ ఆపద ఉన్న నేనున్నాను అని,ఫోన్ చేస్తే సమస్య పరిష్కరించేందుకు కృషి చేస్తానని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మసర్ధి రమేష్, జితేందర్ యాదవ్, కొంద్ర రామచంద్రారెడ్డి, గోపు రాజిరెడ్డి,ఎన్నం మధుకర్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

## ఫ్లెక్సీలను తొలగించాలని కమిషనర్ కి వినతి పత్రం



**లక్షెట్టిపేట, నవంబర్ 11( మన వార్త)**
లక్షెట్టిపేట మున్సిపాలిటీ పరిధిలోని ఊట్కూర్ చౌరస్తాలో షాపుల ముందు కూరగాయలు మరియు ఫ్లెక్సీలు ఏర్పాటు చేయడం వలన మా షాపులు కనబడడం లేవని మేము కిరాయిలు కడుతూ షాపులు నడుపుకుంటున్నామని షాపు యజమానులు వాపోయారు ఫ్లెక్సీలు మరియు కూరగాయల బండ్లు తొలగించగలరని మున్సిపల్ కమిషనర్ కి వినతి పత్రం ఇచ్చారు. ఫ్లెక్సీలు షాప్ ఎదురుగా కట్టడం వలన మా షాపు లోనికి కస్టమర్ రావడంలేదని మాకు ఇబ్బందిగా ఉందని తెలిపారు.

## బీసీ కులగణన చైతన్య సదస్సు ను విజయవంతం చేయండి..



**కరీంనగర్,నవంబర్ 11( మన వార్త ప్రతినిధి):**బీసీ కులగనన చైతన్య సదస్సును విజయవంతం చేయాలని బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు ఎన్నం ప్రకాష్ పిలుపునిచ్చారు. సోమవారం సంఘ కార్యాలయం నిర్వహించిన బీసీ సంక్షేమ మరియు అనుబంధ సంఘాల ముఖ్య కార్యకర్తల సమావేశం లో ఆయన మాట్లాడారు. నవంబర్ 13 బుధవారం రోజున కరీంనగర్ లోని ప్రెస్ భవన్ లో బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఉదయం 11గంటలకు బీసీ కులగణన చైతన్య సదస్సు నిర్వహిస్తామని ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ పాల్గొంటారని తెలిపారు. కావున ఈ కార్యక్రమానికి జిల్లాలోని అన్ని బీసీ కుల సంఘాల అధ్యక్ష కార్యదర్శులు అధిక సంఖ్యలో పాల్గొని తమ సలహాలు సూచనలు తెలుపగలరని కోరారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు నాగుల కనకయ్య గౌడ్, జిల్లా కార్యనిర్వాహణ అధ్యక్షుడు రాచమల్ల రాజు,రాష్ట్ర సహాయ ప్రధాన కార్యదర్శి రంగు సంపత్ , జిల్లా ప్రధాన కార్యదర్శి దొగ్గలి శ్రీధర్,విద్యార్థి సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు నారోజు రాకేష్ చారి,యువజన సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మాదాసు సంజీవ్, నాయకులు రవీందర్,పర్శరాం తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి పోటీలకు ఆర్ అండ్ ఆర్ కాలనీ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు ఎంపిక



**గజ్వేల్ నవంబర్ 11(మన వార్త ప్రతినిధి జీ మురళి)**
ఉమ్మడి మెదక్ జిల్లా తరపున వాలీబాల్ అండర్ 14 బాలికల విభాగంలో రాష్ట్ర స్థాయి పోటీలకు. అక్షిత మరియు. పవిత్ర,అండర్ 17 వాలీబాల్ బాల బాలికల విభాగంలో స్వామి నాయక్, కావ్య,ఇందు,దీక్షేశ్వరి ఎంపిక చేయబడ్డారు. వీరు శనివారం నాడు జరిగిన ఉమ్మడి మెదక్ జిల్లా క్రీడాకారుల ఎంపికలో భాగంగా చేగుంట లో నిర్వహించిన పోటీల్లో తమ మెరుగైన ప్రతిభను ప్రదర్శించి ఎంపిక చేయబడ్డారు. వీరిని పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ కరీముద్దిన్ ,పాఠశాల ఫిజికల్ డైరెక్టర్. ప్రశాంత్,పాఠశాల ఉపాధ్యాయ బృందం ,అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ అధ్యక్షురాలు నీరుడి ఆండాలు, అభినందించారు. కాగా రాష్ట్ర స్థాయి పోటీలు మెదక్ జిల్లా చెగుంట లో ఈ నెల 17 వ తేది నుండి జరగనున్నాయి.

## అవోపా యూనిట్ ఆధ్వర్యంలో ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షునికి పట్టణ అధ్యక్షునికి ఘన సన్మానం



**వేములవాడ,నవంబర్ 11( మన వార్త ప్రతినిధి దెబ్బేటి ప్రవీణ్)**
వేములవాడ పట్టణంలోని అవోపా యూనిట్ ఆధ్వర్యంలో ఆదివారం రోజున జిల్లా ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షునిగా ఎన్నికైన బుస దశరథం, జిల్లా కోశాధికారి చీకొటి నాగరాజు కు మరియు వేములవాడ పట్టణ ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షునిగా ఎన్నికైన సిద్ధంశెట్టి వేణుకు వేములవాడ అవోపా యూనిట్ ఆధ్వర్యంలో అధ్యక్షుల వారికి ఘనంగా సన్మానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆర్యవైశ్యులందరం కలిసికట్టుగా ఆర్యవైశ్య అభివృద్ధికి పాటుపడదామని అన్నారు. ఈ కార్యక్రమంలో అవోపా వేములవాడ యూనిట్ అధ్యక్షులు వంగళ మహేష్, గౌరవాధ్యక్షుడు తాటికొండ పవన్ కుమార్, ప్రధాన కార్యదర్శి అమెటి శ్రీనివాస్, కోశాధికారి మద్ది సత్యనారాయణ,కార్యవర్గ సభ్యులు కట్కం జనార్ధన్ ,గజవాడ శ్రీనివాస్, బుస్స బుచ్చిబాబు,గజవాడ నాగరాజు, గుండ శ్రీకాంత్, నరాల శ్రీనివాస్, దాదాపు 50 మంది సభ్యులు పుర ప్రముఖులు పాల్గొన్నారు.

## ఎం పి ఎల్ ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభించిన భారతీయ జనతా పార్టీ రాష్ట్ర నాయకులు



**వేములవాడ నవంబర్ 11 ( మన వార్త ప్రతినిధి దెబ్బేటి ప్రవీణ్ )**
శ్రీ మహాలక్ష్మి యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రతిఏటా క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించడం జరుగుతుంది. మనకు మానసిక ఒత్తిడే కాకుండా క్రీడల ద్వారా మనిషికి ఎంతో ఉత్తేజాన్ని ఇస్తుంది ఇట్టి కార్యక్రమంలో ఆర్గనైజర్ బైరి సతీష్, రన్నరుఎం పి ఎల్ ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభించిన ( రేగుల రాజ్ కుమార్) భారతీయ జనతా పార్టీ రాష్ట్ర నాయకులు. శ్రీ మహాలక్ష్మి యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రతిఏటా క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించడం జరుగుతుంది. మనకు మానసిక ఒత్తిడే కాకుండా క్రీడల ద్వారా మనిషికి ఎంతో ఉత్తేజాన్ని ఇస్తుంది ఇట్టి కార్యక్రమంలో ఆర్గనైజర్ బైరి సతీష్, రన్నరు స్పాన్సర్ స్ రేగుల రాజ్ కుమార్ కప్స్ స్పాన్సర్ కోలాకాని రాజు టీం కెప్టెన్స్ మామిండ్ల రాజ్ కుమార్, కొండరాజు ,కోలకాని దినేష్ చొప్పరి దీపక్ ఉప్పుల వెంకటేష్, పిల్లి కిరణ్, పిల్లి శ్రీకాంత,మ్యాన సంతోష్ కుమార్, రామకృష్ణ, మధు, కోరిపు మహేష్, సాయి, ఉడతల రాజు, కొండసాయి, భవాని శంకర్, శేఖర్, కూన రాజు, వావిలాల లక్ష్మణ్, గొట్టం నవీన్. యూత్ సభ్యులు పాల్గొన్నారు స్పాన్సర్ స్ రేగుల రాజ్ కుమార్ కప్స్ స్పాన్సర్ కోలాకాని రాజులిటీం కెప్టెన్స్ మామిండ్ల రాజ్ కుమార్, కొండరాజు ,కోలకాని దినేష్ చొప్పరి దీపక్ ఉప్పుల వెంకటేష్, పిల్లి కిరణ్, పిల్లి శ్రీకాంత,మ్యాన సంతోష్ కుమార్, రామకృష్ణ, %ణతీ% మధు, కోరిపు మహేష్, సాయి, ఉడతల రాజు, కొండసాయి, భవాని శంకర్, శేఖర్, కూన రాజు, వావిలాల లక్ష్మణ్, గొట్టం నవీన్. యూత్ సభ్యులు పాల్గొన్నారు.

## మల్లారెడ్డి ఆసుపత్రి యాజమాన్యంపై కేసు నమోదు చేయాలి



**-మేడ్చల్ జోన్ డీసీపీ కి ఫిర్యాదు చేసిన టీయూడబ్ల్యూజే నేతలు...**
**-మల్లారెడ్డి వార్తలు బైకట్ చేద్దాం...**
**-టీయూడబ్ల్యూజే (ఐ జె యు) మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు గడ్డమీద బాలరాజు...**
**నిజాంపేట్ నవంబర్ 11(మనవార్త ప్రతినిధి రాజు)**
జర్నలిస్టులపై దాడులకు తెగబడిన మల్లారెడ్డి ఆసుపత్రి యాజమాన్యంపై చట్టపరమైన చర్యలు తీసుకోకపోతే ఆందోళన ఉధృతం చేస్తామని తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం(ఐజెయు) మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు గడ్డమీది బాలరాజు తెలిపారు. గత శనివారం మల్లారెడ్డి ఆసుపత్రిలో మృతుల బంధువులు చేపట్టిన ఆందోళన కార్యక్రమాన్ని కవర్ చేసేందుకు వెళ్లిన మీడియా ప్రతినిధులపై ఆస్పత్రి వర్గాలు బౌన్సర్లతో దాడులు చేయించారు. ఈ మేరకు సోమవారం పెట్ బషీరాబాద్ లోని మేడ్చల్ జోన్ డిసిపి కోటిరెడ్డి ని కలిసి యాజమాన్యంపై కేసు నమోదు చేయాలని ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా గడ్డమీది బాలరాజు మాట్లాడుతూ వైద్యులు ఉండాల్సిన అస్పత్రి లో బౌన్సర్లకు ఏం పని అని ప్రశ్నించారు. నిబంధనలకు విరుద్ధంగా ఆస్పత్రి ఆవరణలో బౌన్సర్లను నియమించి రోగులను, బంధువులను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మల్లారెడ్డి తన పలుకుబడిన ఉపయోగించి విద్య, వైద్య రంగంలో అన్ని వర్గాల ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆరోపించారు. మీడియా జోలికొస్తే మల్లారెడ్డిని వదిలిపెట్టే సమస్య లేదని హెచ్చరించారు. తాను ఏం చేసినా చెల్లుతుందని భావిస్తే చూస్తూ ఊరుకోబోమన్నారు. రాష్ట్రవ్యాప్తంగా జర్నలిస్టులను ఏకం చేసి ఆందోళన చేపడతామన్నారు. మల్లారెడ్డికి సంబంధించిన రాజకీయ, విద్య, ఆస్పత్రి లకు సంబంధించిన వార్తలను బైకట్ చేయాలని మేడ్చల్ జిల్లా జర్నలిస్టులకు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా డిసిపి కోటిరెడ్డి మాట్లాడుతూ సమగ్ర విచారణ జరిపించి యాజమాన్యంపై కేసు నమోదు చేస్తామని హామీ ఇచ్చారు. జిల్లా వైద్య అధికారులను ఆస్పత్రిలో బౌన్సర్ల విషయమై వివరణ తీసుకొని చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావతం కాకుండా చూస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు దయాకర్ రెడ్డి, దామోదర్ రెడ్డి, శివాజీ, జనార్ధన్ రెడ్డి, కృష్ణారెడ్డి, కుత్బుల్లాపూర్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కోటగడ్డ శ్రీనివాస్, కార్యదర్శి సాయిబాబా, కోశాధికారి శేషారెడ్డి, నాయకులు రాజేందర్, కల్కి మూర్తి, శర్మ, శ్రీధర్, రాజు, ప్రవీణ్, సంతోష్, మాధవ రెడ్డి, బాధిత జర్నలిస్ట్ లు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ జర్నలిస్టు మీడియా యూనియన్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్



**-జక్కుల ఫాల్గుణ**
**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నవంబర్ 11 మనవార్త ప్రతినిధి**
భద్రాద్రి కొత్తగూడెం చుంచుపల్లి మండల పరిధిలోని బాబు క్యాంపులో కామ్రేడ్ చంద్ర సత్యనారాయణ సీతా మనోహర మెమోరియల్ మీటింగ్ సిపిఐ కమ్యూనిటీ హాల్లో తెలంగాణ జర్నలిస్టు మీడియా యూనియన్ ఆధ్వర్యంలో రాష్ట్ర కార్యవర్గ సమావేశం ఏర్పాటు చేయటం జరిగింది ఈ యొక్క సమావేశంలో ఎన్ యు జె ( ఐ ) జాతీయ అధ్యక్షులు రాజ్ బీహార్ మరియు టీజేఎంయు రాష్ట్ర అధ్యక్షులు ఐ ప్రభాకర్ ఆధ్వర్యంలో జరిగిన రాష్ట్రస్థాయి సమావేశంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఉపాధ్యక్షులుగా నియమించడం జరిగింది ఈ సమావేశంలో కత్తి బాలకృష్ణ మాట్లాడుతూ నాపై నమ్మకంతో నాకు ఇచ్చిన పదవి న్యాయం చేస్తానని యూనియన్ ముందుకు తీసుకెళ్తానని విలేకరుల సంక్షేమ పథకాలు అందే విధంగా వారికి అక్రెషన్ ఇప్పించే విధంగా నా సహాయ శక్తుల పనిచేస్తానని ఈ సమావేశంలో మాట్లాడటం జరిగింది ఈ సమావేశంలో భద్రాద్రి జిల్లా అధ్యక్షులు కురుమల్ల శేఖర్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఉపాధ్యక్షులు కత్తి బాలకృష్ణ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ జక్కుల పాల్గొన జిల్లా ఆర్గనైజింగ్ సెక్రెటరీ గొమ్లాపురం సత్యనారాయణ మరియు ప్రవీణ్

## మంగళవారం ఉదయం విద్యుత్తు అంతరాయం



**జహీరాబాద్, నవంబర్ 11 (మన వార్త):** ఈ నెల 12 మంగళవారం ఉదయం 9 గంటల నుండి 10 గంటల 30 నిమిషములో వరకు జహీరాబాద్ నియోజకవర్గం ప్రాంతంలో విద్యుత్తు సరఫరా నిలిపి వేయబడునని జహీరాబాద్ డివిజనల్ ఇంజనీరు లక్ష్మి నారాయణ మీడియాకు విడుదల చేసిన పత్రికా ప్రకటనలో తెలిపారు. జహీరాబాద్ 132/33 కెవి విద్యుత్తు సబ్ స్టేషన్ లో మరమత్తులు పనులు ఉన్నందున, జహీరాబాద్ పట్టణం మినహా రాయికోడ్, ఝరాసంఘం, న్యాల్కల్, జహీరాబాద్ మండలాల ప్రాంతంలో విద్యుత్తు సరఫరా ఉండదని అన్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేసిన ఎమ్మెల్యే మరి రాజశేఖర్ రెడ్డి



**మల్కాజ్గిరి జిల్లా నవంబర్ 11 మన వార్త జిల్లా ప్రతినిధి అంతోని:** అల్వాల్ జిహెచ్ఎంసి పరిధిలోని వెంకటాపురం డివిజన్ నివాసి బి .చలపతి కి మల్కాజ్గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి చేతుల మీదుగా సీఎంఆర్ఎఫ్ చెక్కును నుండి వచ్చిన రెండు లక్షల చెక్కును ఎమ్మెల్యే అందజేశారు. ఈ కార్యక్రమంలో అనిల్ కిషోర్ గౌడ్. సంపత్. జగదీష్ గౌడ్. తదితరులు పాల్గొన్నారు.

## పట్టణవాసి రాజేష్ కు స్వర్ణపుష్పం పుష్కరోత్సవంలో పురస్కారం



**-స్వర్ణపుష్పం మాస పత్రిక అవార్డుల ప్రధానం..**

**వేములవాడ, నవంబర్ 11 ( మన వార్త ప్రతినిధి దెబ్బేటి ప్రవీణ్ )**

హృదయ భారతి సేవా సంస్థ వారి సారద్యంలో స్వర్ణపుష్పం మాస పత్రిక పుష్కరోత్సవం శతాధిక కవి సమ్మేళనం అవార్డుల ప్రధాన ఉత్సవంలో భాగంగా పట్టణానికి చెందిన ప్రముఖ కవి, రచయిత, జర్నలిస్ట్ ఎన్. రాజేష్ కు సన్మానంతో పాటు అవార్డు ప్రతిభ పురస్కారం అందుకోవడం జరిగింది.సుందరయ్య విజ్ఞాన కేంద్రం బాగ్ లింగంపల్లి హైదరాబాద్ లో కన్నులపండగగా జరిగిన ఈ కార్యక్రమం సంస్కృతి సంప్రదాయాలతో ఉట్టిపడుతూ ప్రముఖ కళాకారులచే కూచిపూడి భరతనాట్యం తదుపరి ప్రముఖ కవుల శతాధిక కవి సమ్మేళనం జరిగిన ఈకార్యక్రమంలో..అతిథులుగా శ్రీ బుర్రా వెంకటేశం ఐ ఏ ఎస్, శ్రీమతి సూర్య ధనుంజయ, శ్రీ బాల చంద్ర సుంకు, శ్రీ కసిరెడ్డి వెంకట రెడ్డి, ఆచార్య మసన చెన్నప్ప ఆతిధ్యం వహించగా హృదయ భారతి చైర్ పర్సన్, స్వర్ణపుష్పం మాస పత్రిక ఎడిటర్, డా!! మంగళ ముక్కపాటి గారి అధ్యక్షతన నిర్వహించిన సభలో ప్రముఖ కవులచే రచించబడిన నేటి భారతంలో స్త్రీ సంకలనం ఆవిష్కరణ తో పాటుగా వివిధ రంగాలకు చెందిన ప్రముఖుల తో పాటు ప్రముఖ కవులకు అవార్డు ప్రధానం జరుగగా ప్రముఖ కవిగా ఎన్. రాజేష్ కు అవార్డు ప్రధానంలో భాగంగా శాలువాతో సన్మానం, సంకలనం, సన్మానపత్రం, మెమెంటో ను బహుకరించడం జరిగింది.. ఈ అవార్డు రావడం పట్ల కవి సంతోషం వ్యక్తం చేయగా ఎన్నో కవితలు, మరెన్నో రచనలు పలు పత్రికల్లో ప్రచురితం అవ్వగా పలు సంకలనంలకు ఆద్యం పోసిన మధుర కవి ఎన్. రాజేష్ ను ఇదొక గొప్ప విషయంగా సభలోని అతిధులు హర్షం వ్యక్తం చేయగా పలువురు ప్రముఖులు కవిని ప్రశంశించడం జరిగింది.

## సనాతన ధర్మం అంటే ఫిలాసఫీ కాదు



**-మానవ సంబంధాన్ని పరిపుష్టి చేసేది...**

**-మనిషి యొక్క బాధ్యతలు తెలియజెప్పి..**

**మల్కాజ్గిరి జిల్లా నవంబర్ 10 మన వార్త ప్రతినిధి అంతోని :** ఒకనాడు భారతదేశం విశ్వగురు స్థానంలో ఉందని మనం ఎంత గర్వంగా చెప్పుకున్నామో. ఈనాడు మనకు కనపడేది, వినబడేది ఆనాడే మన సంస్కృతిలో సాంప్రదాయంలో ఉన్నవి ఇవాళ కొత్తగా చెప్పేవి కావు.ఏ ఊరికి వెళ్ళినా ఒక గుడి, ఆ గుడికి ఒక పూజారి ఉంటాడు. గుడిలేని ఊరు వళ్ళకాడుతో సమానమని చెప్తుంటారు. భారతదేశంలో ఈ పాశ్చాత్యనాగరికత వల్ల మన ధర్మం, సంస్కృతి - సాంప్రదాయాలు ఎట్లా విగాథం కలుగుతున్నాయో ఎంత చెప్పిన ఒడవదు. కేవలం అభివృద్ధి పేరిట రోడ్డును, రైల్వే స్టేషన్లను చూసి మనం ఆహా ఓహో అని చెప్పి మాట్లాడుతున్నాం.. కానీ మానవ సంబంధాలు కనుమరుగై అనేక రకాల వినకూడని కనకూడని అంశాలు మనం చూసినప్పుడల్లా బాదేస్తుంది.కనకూడని, వినకూడని అనేక దురాగతాలు దుర్మార్గాలు సమాజంలో చూస్తున్నాం.వీటిని కంట్రోల్ చేయగలిగే శక్తి ప్రభుత్వాలకు లేదు.కంట్రోల్ చేయగలిగే శక్తి మన ధర్మానికి, సంస్కృతికి ఉందని మర్చిపోవద్దు.ఆ ధర్మాన్ని, సంస్కృతిని సమున్నతంగా నిలిపేది మన బ్రాహ్మణులు మాత్రమే.నాగోల్ లో ఉండే ఒక రిటైర్డ్ టీచర్ నాకు ఫోన్ చేసి నేను గుజరాత్ కు వెళ్తాను అంటే ఎందుకని నేను అడిగాను నాకు ఇద్దరు కొడుకులు ఒక కొడుకు అమెరికాలో ఉన్నాడు, ఇంకొక కొడుకు మద్యానికి బానిస అయ్యాడు.గుజరాత్ లో మద్యం నిషేధం అంట కదా.ఇక్కడ కిరాణా షాపులలో, ఇళ్లలో కూడా మద్యం అమ్ముతున్నారు.ఇక్కడ ఉంటే నా కొడుకుని బతికించుకోలేను అంటున్నారు. ఇక్కడ గుడి పక్కన బడి పక్కన కూడా వైన్ షాపులు పెడుతున్నారు. ఊళ్ళల్లో జ్వరం వస్తే టాబ్లెట్ దొరకదేమో కానీ కుతి లేస్తే మాత్రం మద్యం దొరికే పద్ధతి వచ్చింది.రిటైర్డ్ అయిన తరువాత శాంతి, సుఖంగా ఉండవలసిన ప్రిన్సిపాల్ తన కొడుకును కాపాడుకోవడానికి గుజరాత్ వెళ్లడానికి సిద్ధపడిందంటే సమాజం ఎటు పోతుందో అర్థం చేసుకోవాలి.పౌరోహిత్యమునే నమ్ముకొని గ్రామీణ ప్రాంతాలలో ఉండే బ్రాహ్మణులు ఎలా ఇబ్బంది పడుతున్నారో చూస్తా ఉన్నాం.బ్రాహ్మణులకు జ్ఞానం, మేధాసంపత్తు ఉండొచ్చు కానీ పేదరికంలో ఉండేవారు చాలామంది ఉన్నారు. బ్రాహ్మణ పరిషత్తు అనేక సంవత్సరాలుగా వాళ్లకోసం ప్రభుత్వం దగ్గర కొట్లాడి కొన్ని పొందే ప్రయత్నం చేస్తున్నారు.దానికి మా మద్దతు కూడా ఉంటుందని తెలియజేస్తున్నాను.

## సర్దార్ వల్లభాయ్ పటేల్ ఆధ్వర్యంలో 550 సంస్థానాలు భారతదేశంలో విలీనమయ్యాయి



**మల్కాజ్గిరి జిల్లా నవంబర్ 11 మన వార్త ప్రతినిధి అంతోని :** రాష్ట్రీయ ఏకతా పర్వ్ కార్యక్రమంలో కేంద్ర మంత్రివర్యులు కిషన్ రెడ్డి తో కలిసి పాల్గొన్న మల్కాజిగిరి పార్లమెంటు సభ్యులు ఈటల రాజేందర్.వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన టీచర్లకు విద్యార్థులకు సుస్వాగతం.సర్దార్ వల్లభాయ్ పటేల్ ఆధ్వర్యంలో 550 సంస్థానాలు భారతదేశంలో విలీనమయ్యాయి. ఒక్కో రాష్ట్రంలో ఒక్కొక్క సంస్కృతి ఒక్కొక్క సాంప్రదాయాలు ఒక్కో భాష ఉన్నాయి. 75 సంవత్సరాలైనా భారతదేశమంతా ఐక్యతతో ముందుకు పోతుంది. ప్రపంచంలో గొప్ప స్థానాన్ని సంపాదించుకుంది. మన దేశ మహోన్నతిని మరింత పెంచేందుకు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఎనలేని కృషి చేస్తున్నారు. దేశాన్ని గర్వంగా నిలబెడుతున్నారు.హిమాచల్, అరుణాచల్, కేరళ, తెలంగాణ ఏ రాష్ట్రమైన ప్రతి ఒక్కరూ మా నేత నరేంద్ర మోడీ అని గొప్పగా చెప్పుకుంటున్నారు.స్త్రీని పూజించే దేశం భారతదేశం. పాచ్యాత్య సంస్కృతి, డిస్కో టెక్ లు, పబ్బులు మనవి కావు. మన సంస్కృతి, సాంప్రదాయాలను పెంపొందిస్తున్న కేంద్రాలు కేంద్రీయ విద్యాలయాలు. ఒకప్పుడు భారతదేశమంటే చిన్న చూపు ఉండేది. నరేంద్ర మోడీ వచ్చిన తర్వాత ప్రపంచంలో ఎక్కడ ఉన్నా నేను భారతీయుణ్ణి అనే గల్లా ఎగురవేసుకొని చెప్పే స్థితికి వచ్చాము. భారత్ విశ్వగురు స్థానానికి ఎదిగింది.భారతదేశ భవిష్యత్తు చాలా గొప్పగా ఉంటుంది.అమెరికా, రష్యాలను దాటి ఎదగబోతుంది.

## ఎల్కతుర్తి మండల కేంద్రంలో మాజీ ఎమ్మెల్యే పర్యటన...



**ఎల్కతుర్తి నవంబర్ 11( మన వార్త ప్రతినిధి అడ్డూరి అనిల్ ):**

**-నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే సతీష్ కుమార్..**

**-మృతుల కుటుంబ సభ్యులను పరామర్శించారు...**

ఎల్కతుర్తి మండలంలోని శ్రీ రాజరాజేశ్వర గార్డెన్ లో బిఆర్ఎస్ పార్టీ యూత్ నాయకులు శ్రీకాంత్- అనుష గర్ల వివాహ రిసెప్షన్ కి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించరు...అనంతరం కోతుల నడుమ గ్రామం లోని తానిపర్తి రాజేశ్వర్ రావు , పెంచికల్ పెట్ గ్రామంలోని యాల్ల భాస్కర్ రెడ్డి, నాగం సమ్మయ్య, జిల్గుల గ్రామంలోని రావుల పుష్ప ,నాగేల్లి ఆది రెడ్డి.ఇటివల మరణించిన విషయం తెలుసుకొని ఈరోజు వారి కుటుంబ సభ్యులను మాజీ శాసన సభ్యులు వొడితల సతీష్ కుమార్ పరామర్శించడం జరిగింది.అనంతరం వారి మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు,వారి ఆత్మ కి శాంతి చేకూరాలని భగవంతుడు వారి కుటుంబానికి మనో ధైర్యాన్ని ప్రసాదించాలని అన్నారు...అనంతరం బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు మాజీ సర్పంచ్ దుగ్యాని సమ్మయ్య ఇటీవల రోడ్డు ప్రమాదంలో చేయి విరగగా మరియు మర్రి రాజయ్య అనారోగ్యంతో బాధపడుతుండగా వారి ఇంటికి వెళ్లి పరామర్శించారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు పిట్టల మహేందర్,సింగిల్ విండో చైర్మన్ శ్రీపతి రవీందర్ గౌడ్..మాజీ వైస్ ఎంపీపీ తంగెడ నగేష్,మాజీ ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు కడారి రాజు,బిఆర్ఎస్వి నియోజకవర్గ ఉపాధ్యక్షులు గోడిశాల వినయ్ గౌడ్, యువసేన అధ్యక్షులు చిట్టి గౌడ్, సీనియర్ నాయకులు చెవుల కొమురయ్య,దేవేందర్ రావు,గడ్డం రవి,దేవేందర్ రెడ్డి,పుల్లూరి రవీందర్రావు, శ్రీపతి సంపత్ బాబురావు,భాష బత్తిని రాజేందర్, గొపాగాని తిరుపతి కుమార్,రాజా,శ్రీనివాస్ రెడ్డి,రావుల ప్రదీప్ మోహన్ రెడ్డి ,వేముల శ్రీనివాస్,చంద్రయ్య,భాగ్య, మాజీ ప్రజప్రతినిధులు నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## గోమాత సీమంతం విజయవంతం చేయాలి జగ్గయ్యగారి శేఖర్



**గజ్వేల్ నవంబర్,11(మన వార్త ప్రతినిధి జీ మురళి)**

ముక్కోటి దేవతలు కొలువుండే గోవును పూజిస్తే అంతా మంచి జరుగుతుందని గజ్వేల్ ప్రజ్ఞాపూర్ వాసవి క్లబ్ అధ్యక్షుడు జగ్గయ్య గారి శేఖర్ అన్నారు సోమవారం సిద్దిపేట జిల్లా గజ్వేల్ శ్రీ సీతారామ ఉమామహేశ్వర ఆలయ ప్రాంగణంలో గజ్వేల్ ప్రజ్ఞాపూర్ వాసవి క్లబ్ అధ్యక్షుడు గజ్వేల్ మండల ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడు జగ్గయ్య గారి శేఖర్ మాట్లాడుతూ గోవును పూజిస్తే మంచి జరుగుతుందని వాసవి క్లబ్ ఆధ్వర్యంలో గోమాతకు సీమంతం కార్యక్రమం మంగళవారం రోజున నిర్వహించడం జరుగుతుందని,శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి అమ్మవారి ఆలయంలో శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, మహిళల ఆధ్వర్యంలో సామూహిక వాసవి పారాయణం, గోమాతకు సీమంతం కార్యక్రమం అనంతరం మహా అన్నప్రసాద వితరణ కార్యక్రమం ఉంటుందని ఈ కార్యక్రమంలో అందరూ పాల్గొని వాసవి మాత, గోమాత కరుణాకటాక్షాలకు పాత్రులు కావాలని కోరారు ఈ కార్యక్రమంలో గంగిశెట్టి వెంకటేశం, సిరిపురం సత్యనారాయణ, ఉమేష్, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## మల్లారెడ్డి ఆసుపత్రి యాజమాన్యంపై కేసు నమోదు చేయాలి



**- మేడ్చల్ జోన్ డీసీపీ కి ఫిర్యాదు చేసిన టీయూడబ్ల్యూజే నేతలు...**


**- మల్లారెడ్డి వార్తలు బైకాట్ చేద్దాం...**

**- టీయూడబ్ల్యూజే (ఐజెయు) మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు గడ్డమీద బాలరాజు...**

**తెలంగాణస్టేట్ఇన్చార్జి, భాస్కర్ చారి,నవంబర్ 11,మనవార్త.**

జర్నలిస్టులపై దాడులకు తెగబడిన మల్లారెడ్డి ఆసుపత్రి యాజమాన్యంపై చట్టపరమైన చర్యలు తీసుకోకపోతే ఆందోళన ఉధృతం చేస్తామని తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం(ఐజెయు) మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు గడ్డమీది బాలరాజు తెలిపారు. గత శనివారం మల్లారెడ్డి ఆసుపత్రిలో మృతుల బంధువులు చేపట్టిన ఆందోళన కార్యక్రమాన్ని కవర్ చేసేందుకు వెళ్లిన మీడియా ప్రతినిధులపై ఆస్పత్రి వర్గాలు బౌన్సర్లతో దాడులు చేయించారు. ఈ మేరకు సోమవారం పెట్ బషీరాబాద్ లోని మేడ్చల్ జోన్ డిసిపి కోటిరెడ్డిని కలిసి యాజమాన్యంపై కేసు నమోదు చేయాలని ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా గడ్డమీది బాలరాజు మాట్లాడుతూ వైద్యులు ఉండాల్సిన అస్పత్రి లో బౌన్సర్లకు ఏం పని అని ప్రశ్నించారు. నిబంధనలకు విరుద్ధంగా ఆస్పత్రి ఆవరణలో బౌన్సర్లను నియమించి రోగులను, బంధువులను భయబ్రాంతులకు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మల్లారెడ్డి తన పలుకుబడిన ఉపయోగించి విద్య, వైద్య రంగంలో అన్ని వర్గాల ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆరోపించారు. మీడియా జోలికొస్తే మల్లారెడ్డిని వదిలిపెట్టే సమస్య లేదని హెచ్చరించారు. తాను ఏం చేసినా చెల్లుతుందని భావిస్తే చూస్తే ఊరుకోబోమన్నారు. రాష్ట్రవ్యాప్తంగా జర్నలిస్టులను ఏకం చేసి ఆందోళన చేపడతామన్నారు. మల్లారెడ్డికి సంబంధించిన రాజకీయ,విద్య, ఆస్పత్రి లకు సంబంధించిన వార్తలను బైకట్ చేయాలని మేడ్చల్ జిల్లా జర్నలిస్టులకు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా డిసిపి కోటిరెడ్డి మాట్లాడుతూ సమగ్ర విచారణ జరిపించి యాజమాన్యంపై కేసు నమోదు చేస్తామని హామీ ఇచ్చారు. జిల్లా వైద్య అధికారులను ఆస్పత్రిలో బౌన్సర్ల విషయమై వివరణ తీసుకొని చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావతం కాకుండా చూస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు దయాకర్ రెడ్డి, దామోదర్ రెడ్డి, శివాజీ, జనార్ధన్ రెడ్డి, కృష్ణారెడ్డి, కుత్బుల్లాపూర్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కోటగడ్డ శ్రీనివాస్, కార్యదర్శి సాయిబాబా,కోశాధికారి శేషారెడ్డి,నాయకులు రాజేందర్, రాజు,ప్రవీణ్,సంతోష్, మాధవ రెడ్డి, బాధిత జర్నలిస్ట్ లు తదితరులు పాల్గొన్నారు.

## 133 డివిజన్ లో భరత్ నగర్ లో అభివృద్ధి పనులు ప్రారంభించిన కాంగ్రెస్ నాయకులు



**మల్కాజిగిరి జిల్లా నవంబర్ 10 మనవార్త ప్రతిని అంతోని** : అల్వాల్ జిహెచ్ఎంసి పరిధిలోని 133 డివిజన్ మచ్చ బొల్లారం కౌకూర్ రాజీవ్ గృహకల్ప మైనంపల్లి హనుమంత్ అన్న ఆధ్వర్యంలో భరత్ నగర్ లో దెబ్బతిన్న రోడ్డుకు మరమ్మతులు చేశారు.రెండు వారాలుగా రోడ్డు పాడైపోవడంతో ప్రత్యేకించి సీనియర్ సిటిజన్లు రాకపోకలు సాగించే సమయంలో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. రోడ్డు కారణంగా వాహనాలకు కూడా నష్టం వాటిల్లుతోంది. దీంతో వ్యాంబే కాలనీకి ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరాకు అంతరాయం ఏర్పడింది.నీటి కొరతతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.ట్రక్కులు మరియు జెసిబిలను ఉపయోగించి మా వ్యక్తిగత నిధులతో ప్రజలు, వాహనాలు మరియు వాటర్ ట్యాంకర్ల సులభ రాకపోకల కోసం దెబ్బతిన్న రహదారిని మరమ్మతులు చేశారు.వాంబే కాలనీకి నీటి సరఫరా తన ప్రారంభం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

## నూతన గ్రంథాలయంను ప్రారంభించిన ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి



**హన్మకొండ జిల్లా, నడికుడ నవంబర్11బీ(మన వార్త ప్రతినిధి శనిగరపు రమేష్)**
గీసుగొండ మండలం కొనయ మాకుల గ్రామంలో నూతన గ్రంథాలయమును ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రంథాలయాల నిర్వహణ, పుస్తకాల ఏర్పాటుకు ఎన్నారైలు, ప్రభుత్వ ఉద్యోగులు, దాతలు ముందుకు రావాలని కోరారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం గ్రంథాలయాలను పట్టించుకోలేదని విమర్శించారు. ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వ పనిచేస్తుందన్నారు. నిరుద్యోగులకు విద్య, ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించడంతోపాటు అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వ పనిచేస్తుందని తెలిపారు. రాజకీయ పార్టీలకు అతీతంగా గ్రంథాలయాలను గ్రామాలలో ఏర్పాటు చేసుకోవాలని, ఇందుకోసం గ్రామంలోని ఎన్నారైలు ప్రభుత్వ ఉద్యోగులు ముందుకు వచ్చేలా ప్రోత్సహించాలన్నారు.

## వేములవాడలో మూడు రోజులపాటు కటింగ్ షాపులు బంద్



**వేములవాడ, నవంబర్ 11 (మన వార్త ప్రతినిధి నందు రావు):**
వేములవాడ పట్టణంలో మూడు రోజులపాటు కటింగ్ షాపులను మూసివేస్తున్నట్లు నాయి బ్రాహ్మణ కులస్తులు సోమవారం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టణంలో మంగలి కులానికి చెందిన వ్యక్తి కాకుండా, వేరే కులానికి చెందిన వ్యక్తి కార్పొరేట్ స్థాయిలో కటింగ్ షాపును నెలకొల్పడాన్ని నిరసిస్తూ మూడు రోజులపాటు వివిధ పద్ధతుల్లో నిరసన కార్యక్రమాలు తెలియజేస్తున్నట్లు, కార్పొరేట్ స్థాయిలో కటింగ్ షాప్ నెలకొల్పడంతో మా వ్యాపారాలు దెబ్బ తినే ప్రమాదం ఉందని, ఈ నిరసన కార్యక్రమాల్లో జిల్లా, రాష్ట్ర స్థాయి నాయకులు పాల్గొంటున్నట్లు కులస్తులు తెలిపారు. దీనిపై స్థానిక ఎమ్మెల్యే స్పందించి నాయి బ్రాహ్మణ కులస్తులకు న్యాయం చేయాలని, లేనియెడల న్యాయం జరిగే నిరసన కార్యక్రమాలు కొనసాగుతూనే ఉంటాయని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు గడ్డం నవీన్,ఉపాధ్యక్షులు సారంపల్లి సంతోష్, ఇన్నారం రమేష్,ప్రధాన కార్యదర్శి గంగిపల్లి చిరంజీవి, ఉప కార్యదర్శి అమృతా అనిల్, కో కార్యదర్శి వెలిచాల శ్రీకాంత్, భూమేష్, గడ్డం తిరుపతి, కళ్యాణం లక్ష్మణ్, కోత్వాల్ నరసింహులు, సూత్రం శ్రీనివాస్,గంగిపల్లి రవి, ఇన్నారం మహేష్, గడ్డం రాజు, వెలిచాల శ్రీధర్, కంది సుదర్శన్, తంగడిపల్లి భూమేష్, తంగదపెల్లి శ్రీనివాస్, ఇన్నారం ప్రశాంత్ తదితరులున్నారు.

## సిసి రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి



**హన్మకొండ జిల్లా, వరకాల నవంబర్11బీ(మన వార్త ప్రతినిధి శనిగరపు రమేష్)**
గీసుగొండ మండలంహో కొనయ మాకుల గ్రామంలో సిసి రోడ్డు నిర్మాణ పనులకు పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...వరకాల నియోజకవర్గం లోని అన్ని గ్రామాలలో మౌలిక వసతులను ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం అన్ని విధాలుగా కృషి చేస్తుందని అన్నారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలోనే గ్రామాల అభివృద్ధి సాధ్యమని అన్నారు. గత ప్రభుత్వ పాలకుల చేతుల్లో గ్రామాలు నిరాదరణకు, నిర్లక్ష్యానికి గురైనాయని, నేడు కాంగ్రెస్ పాలనలోహో క్రమక్రమంగా అభివృద్ధి చెందుతున్నాయని అన్నారు.

## వెనుక నుండి ద్విచక్రవాహనాన్ని ఢీకొన్న కారు

**-ఒకరికి తీవ్ర గాయాలు..**



**శంకరపట్నం:నవంబర్ 11 (మనవార్త ప్రతినిధి నేరెళ్ల సంతోష్)**
ద్విచక్ర వాహనాన్ని వెనుక నుండి కారు ఢీకొన్న ఘటనలో ఒకరికి తీవ్ర గాయాలయ్యాయి. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం శంకరపట్నం మండలం చింతలపల్లి గ్రామానికి చెందిన మునిగంటి ఐలయ్య (55) ఎక్సెల్ మోపెడ్ వాహనం మీద మొలంగూర్ అడ్డ రోడ్డు నుండి తన స్వగ్రామం చింతలపల్లికి వెళ్తుండగా మొలంగూర్ బీసీ కాలనీ వద్ద కారు వెనుక నుండి ఢీ కొనడంతో ఐలయ్య తలకు మరియు వీపు భాగాన తీవ్రంగా గాయాలయ్యాయి. స్థానికులు 108 కు ఫోన్ చేయడంతో 108 సిబ్బంది ఈఎంటి సతీష్ రెడ్డి,పైలట్ గోపికృష్ణ సంఘటన స్థలానికి చేరుకొని క్షతగాత్రున్ని ప్రథమ చికిత్స అందిస్తూ హుజురాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కారు డ్రైవర్ మద్యం మత్తులో ఉండడం వల్లనే ఈ ప్రమాదం జరిగిందని గ్రామస్తులు తెలిపారు.

## ఆమె కండ్లు సజీవం..

**-ఇద్దరి అంధుల జీవితాల్లో వెలుగు.**



**జమ్మికుంట, నవంబర్ 11( మన వార్త ప్రతినిధి):**
జమ్మికుంట పట్టణం చర్చికాలనీకి చెందిన రాసమల్ల రోజా (31)గుండె పోటుతో ఆదివారం సాయంత్రం అకాల మృతిచెందగా మిత్రుడు పబ్బు రవీందర్ సమాచారము మేరకు యోగ గురువు నరహరి గర్రెపల్లి వెంకటేశ్వర్లు,కౌన్సిలర్ రావికంటి రాజు నేత్రదానంపై మృతురాలి కుటుంబ సభ్యులకు అవగాహనకల్పించారు. కుటుంబసభ్యుల అంగీకారంతో యోగా గురువు మరియు సదాశయ ఫౌండేషన్ కరీంనగర్ జిల్లా అధ్యక్షులు మచ్చ గిరి నరహరి ఆధ్వర్యంలో వరంగల్ %వా్యా% టెక్నీషియన్ లక్ష్మణ్ సహకారంతో మృతురాలి నేత్రాలు సేకరణ చేసి హైదరాబాద్ %వా్యా% ఐ బ్యాంక్ కు పంపించి ఇద్దరు అంధులకు చూపును ప్రసాదించారు. మృతురాలి భర్త రాసమల్ల రవికుమార్ ,కుమారుడు కార్తికేయ, కూతురు నిహారిక,మరియు సహకరించిన గర్రెపల్లి వెంకటేశ్వర్లు డీలర్, చిటికేసి శివానందయ్య, ముత్యాల జగదీశ్వర్ మరియు బంధుమిత్రులకు సదాశయ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షులు శ్రవణ్ కుమార్ , జాతీయ ప్రధాన కార్యదర్శి లింగమూర్తి ,జాతీయ కార్యదర్శి డాక్టర్ భీష్మాచారి,ముఖ్య సలహాదారులు నూక రమేష్, గౌరవ అధ్యక్షులు రామకృష్ణారెడ్డి,ప్రచార కార్యదర్శి వాసు కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు నరహరి లగిశెట్టి చంద్రమౌళి, మరియు బంధు మిత్రులు అభినందనలు ధన్యవాదాలు తెలిపారు.

## కార్తీక మాసం సందర్భంగా భక్తులతో పోటెత్తిన వేములవాడ శ్రీరాజరాజేశ్వర స్వామి వారి ఆలయం



**వేములవాడ నవంబర్ 11 ( మన వార్త ప్రతినిధి దెబ్బేటి ప్రవీణ్ )**
వేములవాడ పార్వతీ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి ఆలయం కార్తీక మాసం సోమవారం సందర్భంగా భక్తులతో పోటెత్తింది. వేకువ జాము నుంచే భక్తులు ధర్మగుండంలో స్నానమాచరించి తమ ప్రీతికరమైన కోడెమొక్కు చెల్లించుకున్నారు. ఆలయ కల్యాణకట్టలో భక్తులు తలనీలాలు సమర్పించుకున్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు ఏర్పడకుండా ఆలయ ఈవో వినోద్ రెడ్డి ఎప్పటికప్పుడు ఆలయ అధికారులు సిబ్బందికి సూచనలు చేస్తూ పర్యవేక్షించారు..

## బోనస్ ప్రభుత్వమే చెల్లిస్తుంది...



**-కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి చేసిన వ్యాఖ్యలు సరికాదు...**
**-పీసీసీ సభ్యులు బత్తిని శ్రీనివాస్ గౌడ్...**
**శంకరపట్నం:నవంబర్ 11(మనవార్త ప్రతినిధి నేరెళ్ల సంతోష్)**
సన్న వడ్లకు ప్రభుత్వం బోనస్ ఎగవేసేందుకే ధాన్యం కొనుగోలులో జాప్యం చేస్తునారని కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ చేసిన వ్యాఖ్యల్లో ఎలాంటి వాస్తవం లేదని మాజీ జెడ్పిటిసి,పీసీసీ సభ్యులు బత్తిని శ్రీనివాస్ గౌడ్ ఖండించారు. శంకరపట్నం మండల కేంద్రంలోని మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. బండి సంజయ్ చేసిన వాక్యాలు రైతులను గందరగోళంలో పడవేసి,ధాన్యాన్ని దళారులకు తక్కువ ధరకు అమ్ముకునేలా ఉన్నాయన్నారు. రైతులకు భరోసా కల్పించాల్సిన కేంద్ర సహాయ మంత్రి రైతులను అయోమయానికి గురిచేసే విధంగా బోనస్ ఎగొట్టేందుకు కొనుగోలు చేయడం లేదని మాట్లాడడం విడ్డూరంగా ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రైతులకు మేలు చేసే విధంగా సన్న రకం ధాన్యానికి బోనస్ ప్రకటించిందని పేర్కొన్నారు. ఆదివారం హమాలీలకు సెలవు దినం కావున సెలవు దినం రోజే వడ్ల కుప్పల కాడ వడ్లు జోకుతలేరని మాట్లాడిన నీకు ఆదివారం సెలవు దినం అని తెలియదా.? తెలిసి కూడా కావాలని మాట్లాడారా.? ఎంతవరకు సమంజసమని ఎద్దేవా చేశారు. ఈనెల 8న ధాన్యం కొనుగోలు కేంద్రాలలో తూకాలు ప్రారంభమై ఇప్పటివరకు మండలంలోని కొనుగోలు కేంద్రాలలో 26వేల క్వింటాళ్ల ధాన్యం కొనుగోలు చేసినట్లు పేర్కొన్నారు. గత ప్రభుత్వంలో మిల్లర్లు సీఎంఆర్ బియ్యాన్ని బాకీ పడి ఉన్నందున కొంత జాప్యం జరిగిందని తెలిపారు. డిఫాల్టర్ లేని మిల్లర్లకు ధాన్యం కేటాయింపులు జరిగాయని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో 2014 మార్చి 24 నాడు జగిత్యాల నుండి వరంగల్ వరకు జాతీయ రహదారికి నిధులు మంజూరు అయితే రెండుసార్లు ఎంపీగా ఉండి ఏం చేశావని ప్రశ్నించారు.? జాతీయ రహదారి నిర్మాణంలో పూర్తి చేయడంలో పదేళ్లు ఎందుకు పట్టిందని ప్రశ్నించారు.? పదేళ్లు కేంద్రంలో మీ ప్రభుత్వమే అధికారంలో ఉంది కదా జాతీయ రహదారి పనులు ఎందుకు పూర్తి చేయలేదని మండిపడ్డారు. ఈ సమావేశంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గోపగోని బసవయ్య గౌడ్,మత్స్య గిరింద్ర స్వామి ఆలయ చైర్మన్ ఉప్పుగల్ల మల్లారెడ్డి,బీసీ సెల్ అధ్యక్షుడు నాంపెల్లి తిరుపతి, నాయకులు బండారి తిరుపతి, కాల్వ పాపిరెడ్డి,పెంట సాంబయ్య,యూత్ కాంగ్రెస్ నాయకులు మహమ్మద్ ఇస్మామోద్దీన్, షారుక్, కేశవపట్నం గ్రామ శాఖ అధ్యక్షులు మొలంగూరి సదానందం, కార్యకర్తలు కోరెం రాజిరెడ్డి,ఉడిగే తిరుపతి,జనగాం రాజయ్య, దేవునూరి కృష్ణయ్య,దేవునూరి వెంకటేష్,ఆడితం కుమార్, వెంకటేశం,గొట్టే మధు, బొంతల శ్రీనివాస్,తదితరులు పాల్గొన్నారు.

## వెలిచాల జగపతిరావు విగ్రహ ఏర్పాటు మానేరు రివర్ ఫ్రంట్ కు వెలిచాల పేరు పెట్టాలని సాధన సమితి ఏర్పాటు



**కరీంనగర్ నవంబర్ 11 ( మన వార్త ప్రతినిధి దెబ్బేటి ప్రవీణ్)**
కరీంనగర్ కార్పొరేషన్ పరిధిలో ప్రముఖ తెలంగాణ ఉద్యమ కారులు, సీనియర్ కాంగ్రెస్ నేత, మాజీ ఎమ్మెల్యే దివంగత నేత వెలిచాల జగపతిరావు విగ్రహ ఏర్పాటుతోపాటు మానేరు రివర్ ఫ్రంట్ కు ఆ మహా నాయకుడి పేరు ప్రభుత్వం పెట్టాలని కృషి చేసేందుకు గానూ ఆయన అభిమానులు అంతా కలిసి ఒక సాధన సమితిని సోమవారం ఏర్పాటు చేసుకున్నారు. కరీంనగర్ పరిధిలో జగపతిరావు విగ్రహ ఏర్పాటుకు స్థలం కేటాయించాలని వీరంతా ఇటీవల మున్సిపల్ కమిషనర్ చాహత్ బాజ్పాయ్ కి వినతి పత్రం అందజేశారు. అలాగే కరీంనగర్ ఉజ్వల పార్కు కు వెలిచాల జగపతిరావు పేరు పెట్టాలని కోరుతూ ఇటీవల రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కు వినతి పత్రం అందజేశారు. సోమవారం కరీంనగర్ లో జగపతిరావు అభిమానులంతా సమావేశమై వెలిచాల జగపతిరావు విగ్రహ ఏర్పాటు, మానేరు రివర్ ఫ్రంట్ కు వెలిచాల పేరు పెట్టేలా ప్రభుత్వం కృషి చేసేలా ఓ సాధన సమితిని ఏర్పాటు చేసుకున్నారు. ఈ సాధన సమితికి కన్వీనర్ గా సరిల్ల రతన్ రాజు, కో కన్వీనర్ గా గండి రాజేశ్వర్, అడ్వైజర్లుగా దర్శనాల నారాయణ, ఎండి ఖషిద్, పులి నరసింహారావు, డైరెక్టర్ గా చిందం శ్రీనివాస్ ను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కరీంనగర్ అభివృద్ధికి జగపతిరావు ఎనలేని కృషి చేశారని తెలిపారు. కరీంనగర్ రూపురేఖలే మార్చిన మహనీయుడు జగపతి రావు అని పేర్కొన్నారు. పేదల బంధువుగా వారి సంక్షేమానికి నిరంతరం పాటుపడిన గొప్ప నేత వెలిచాల చెప్పారు. ఆ మహనీయుడికి జ్ఞాపకంగా విగ్రహం ఏర్పాటుకు స్థలంతో పాటు ఉజ్వల పార్కు, మానేరు రివర్ ఫ్రంట్ కు జగపతిరావు పేరు పెట్టాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, మంత్రులు పొన్నం ప్రభాకర్ శ్రీధర్ బాబుకి, కరీంనగర్ ఎంపీ కరీంనగర్ ఎమ్మెల్యే మేయర్ కరీంనగర్ కార్పొరేటర్లు అందరికీ వినతి పత్రాలు అందించి విన్నవిస్తామని సాధన సమితి ప్రతినిధులు నిర్ణయించారు.

## గార్మి వేడుకల్లో పాల్గొన్న మాజీ మంత్రి వనమా వెంకటేశ్వరరావు



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నవంబర్ 11 ( మనవార్త ప్రతినిధి)**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం బస్టాండ్ సెంటర్లో కార్ టాక్సీ ఓనర్స్ డ్రైవర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన గార్మివేడుకల్లో పాల్గొని కొత్తగూడెం మాజీ శాసనసభ్యులు రాష్ట్ర మాజీ మంత్రి వనమా వెంకటేశ్వరరావు మాట్లాడుతూ అల్లా ఆశీస్సులతో అందరూ డ్రైవర్స్ ఓనర్స్ సుఖ సంతోషాలు అష్టైశ్వర్యాలు భోగ భాగ్యాలతో యొక్క వ్యాపారాలు నడవాలని మనస్ఫూర్తిగా శుభాకాంక్షలు తెలియజేశారు వనమా తో పాటుగా కొత్తగూడెం ఉర్దూగర్ మాజీ చైర్మన్ ఎస్.కె అన్వర్ పాషా కొత్తగూడెం డివిజన్ ఆత్మ కమిటీ చైర్మన్ బత్తుల వీరయ్య గారు అడ్డా ప్రెసిడెంట్ కృష్ణారెడ్డి గొల్ల రవి కరీం చారి కృష్ణమూర్తి తదితరులు డ్రైవర్ ఓనర్స్ పాల్గొన్నారు

## ఇతరులపై ఆధారపడకుండా యువత స్వయం ఉపాధితో అభివృద్ధి చెందాలి



**నవంబర్ 11 మన వార్త ప్రతినిధి.**
కడ్తాల్ మండల మాజీ జెడ్పిటిసి జర్పుల దశరథ్ నాయక్ కర్తాల్ మండల కేంద్రంలోని రాంనుంతల గేట్ దగ్గర టీ కనెక్ట్ టీ స్టాల్ ను రామచందర్ నాయక్ ఏర్పాటు చేయడం జరిగింది ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కడ్తాల్ మండల రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ మరియు కడ్తాల్ మండలం మాజీ జెడ్పిటిసి జర్పుల దశరథ్ నాయక్‌లి ఆమనగల్లు మాజీ జెడ్పిటిసి అనురాధ పత్య నాయక్ తో కలిసి ప్రారంభించడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమాన్ని పురస్కరించుకొని జడ్పిటిసి మాట్లాడుతూ యువకులు ఎవరిపై ఆధారపడకుండా తనకు తాను ఉపాధిని సృష్టించుకుని స్వయంగా ముందుకు సాగాలని స్వయంకృషితో ఎదగాలని సూచించారు అదేవిధంగా టీ స్టాల్ ను ఏర్పాటుచేసిన ఓనర్ రామచందర్ నాయక్ ని శాలువాతో సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ వీరయ్య రైతు కోఆర్డినేటర్ వీరయ్య ఎంపీటీసీలు సరిత పంతు కుమార్ సర్పంచులు సోనా శ్రీను రాములు నాయక్ పూజ దేవా నాయక్ స్థానిక నాయకులు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## డిఎంహెచ్ఓ సాంబశివరావును కలిసిన డాక్టర్ లు



**హన్మకొండ నవంబర్ 11(మనవార్త ప్రతినిధి కొడెపాక శ్రీకాంత్):** వరంగల్ జిల్లా మెడికల్ అధికారి(డిఎంహెచ్ఓ) గా నూతనంగా భాద్యతలు తీసుకున్న డాక్టర్ సాంబశివరావును హన్మకొండలోని ఆయన నివాసంలో పలువురు డాక్టర్ లు సోమవారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు సాంబశివరావుకు పూల బోకే అందించి, శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా వారు వరంగల్ జిల్లాలోని వివిధ గ్రామాలలో ఉన్న ప్రస్తుత వైద్య, ఆరోగ్య పరిస్థితుల గూర్చి డిఎంహెచ్ఓ సాంబశివరావుతో చర్చించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ జిల్లా మెడికల్ అధికారి ప్రకాష్,మెడికల్ అధికారి సుమన్,ఎస్సీ, ఎస్టీ మెడికల్, హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు బొడ్డు ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన ఉమ్మడి జిల్లా ప్రత్యేక అధికారి కర్ణన్



**శంకరపట్నం:నవంబర్ 11(మనవార్త ప్రతినిధి నేరెళ్ల సంతోష్)** వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని, కులగణన సర్వే తీరును కరీంనగర్ ఉమ్మడి జిల్లా ప్రత్యేక అధికారి ఆర్,వి కర్ణన్ అధికారులతో కలిసి పరిశీలించారు.కరీంనగర్ జిల్లా మానకొండూర్ నియోజకవర్గం శంకరపట్నం మండలంలోని కేశవపట్నం వ్యవసాయ ఉప మార్కెట్ యార్డులో సోమవారం వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించారు,జిల్లాలో ఇప్పటివరకు కొనుగోలు చేసిన దాన్యం వివరాలను పౌర సరఫారాల శాఖ అధికారిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం వంకాయగూడెం గ్రామంలో కుల గణన సర్వేను పరిశీలించారు.సర్వే తీరును ఎన్యుమరెటర్ ను, ఇంటి యజమానిని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు లక్ష్మీ కిరణ్,ప్రఫుల్ దేశాయ్, సివిల్ సప్లై డిఎం రజనీకాంత్,జిల్లా వ్యవసాయ శాక అధికారి భాగ్యలక్ష్మి, జిల్లా సహకార అధికారి రామానుజ చారి,శంకరపట్నం మండల ఎంపీడీవో గోల్కొండ కృష్ణ ప్రసాద్, వ్యవసాయ శాఖ అధికారి వెంకటేష్, ఎంపీవో ప్రభాకర్, తాడికల్ సహకార సంఘం చైర్మన్ కేతిరి మధుకర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ ఇసుకకు రవాణా చేస్తే ఎంతటి వారైనాచర్యలు తప్పవు



**-కల్వకుర్తి ఎస్సై మాధవరెడ్డి...**
**నవంబర్ 11 మన వార్త ప్రతినిధి**


నాగర్ కర్నూల్ జిల్లా కల్వకుర్తి మండల పరిధి జీడిపల్లి గ్రామ శివారులో విధులు నిర్వహిస్తున్న కానిస్టేబుల్ లకు మూడు ఇసుక ట్రాక్టర్లు ఎదురు కాగా అట్టి ట్రాక్టర్లను పరిశీలించి ఎలాంటి అనుమతులు లేవని తెలిసి, దుందుభి వాగు నుండి అక్రమంగా రవాణా చేస్తున్నారని, తెలుసుకొని అట్టి అక్రమ ఇసుకతో నిండిన మూడు ట్రాక్టర్లను కల్వకుర్తి పోలీస్ స్టేషన్ కు తరలించారు, అనంతరం ఫిర్యాదు అందిన వెంటనే అట్టి ట్రాక్టర్లయజమానులపై ఎస్ఐ మాధవరెడ్డి కేసు నమోదు చేయడం జరిగిందని తెలిపారు, అక్రమ ఇసుక రవాణా దందాలకు పాల్పడితే వారు ఎంతటి వారైనా చట్టపరంగా కఠిన చర్యలు తప్పవని ఎస్ఐ మాధవరెడ్డి హెచ్చరించారు.

## అంబులెన్స్ సౌకర్యం కల్పించాలి



**శాయంపేట (మన వార్త నవంబర్ 11)** శాయంపేట మండలానికి అంబులెన్స్ సౌకర్యం పేపర్ ప్రకటనలకే పరిమితమైతుందని మండల కేంద్రంలో ఏర్పాటు చేసినటువంటి విలేకరుల సమావేశంలో బిజెపి మండల ప్రధాన కార్యదర్శి నరహరిశెట్టి రామకృష్ణ అన్నారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ స్థానిక మండల కేంద్రంలో అత్యవసరమైన అంబులెన్స్ లేకపోవడం వల్ల ప్రమాదానికి గురైన వారు చాలామంది ఇబ్బంది పడుతున్నారనీ గత కొద్ది రోజుల క్రితం శాయంపేట నివాసి ద్విచక్ర వాహనంపై వెళ్తున్న క్రమంలో కుక్క అడ్డు వచ్చి అదుపుతప్పి కింద పడగా ఆ వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయని బయట నుండి అంబులెన్స్ రావడానికి చాలా సమయం పట్టింది.కాబట్టి అంబులెన్స్ విషయంలో గతంలో స్థానిక ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అంబులెన్స్కు నిధులు కేటాయించామని చెప్పడం తప్ప ఇప్పటివరకు ఆంబులెన్స్ జాడే లేకుండా పోయిందని ఇప్పటికైనా స్పందించి అంబులెన్స్ ను స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి మంజూరు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో బీసీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు ఉప్పు రాజు, సీనియర్ నాయకులు రాసిన బాసాని విద్యాసాగర్, కొత్తపెల్లి శ్రీకాంత్, అనుమండ్ల రమేష్ తదితరులు పాల్గొన్నారు

## గ్యార్మి షరీఫ్ వేడుకల్లో పాల్గొన్న ఎంఎల్ఏ గండ్ర సత్యనారాయణ రావు



**శాయంపేట (మన వార్త నవంబర్ 11)** శాయంపేట మండలం పెద్దకోడెపాక గ్రామంలో ముస్లింలు జరుపుకున్న గ్యార్మి షరీఫ్ వేడుకల్లో వారి ఆహ్వానం మేరకు ముఖ్య అతిథిగా భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మండల, గ్రామ కాంగ్రెస్ ముఖ్య నేతలతో కలిసి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.కాగా ఎమ్మెల్యేకు పూలతో ఘన స్వాగతం పలికారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. కులమత బేధాలు లేకుండా ఎంతో ఘనంగా ముస్లిం సోదరులు గ్యార్మి పండుగను జరుపుకుంటారని అన్నారు.ప్రతీ ఒక్కరూ న్యాయబద్ధమైన జీవితం గడపాలని ప్రపంచ శాంతి కొరకు పాటుపడాలని అన్నారు.ప్రతి ఏటా గ్యార్మి పండుగను ప్రపంచమంతా ముస్లిం సోదరులు ఎంతో సంతోషంగా జరుపుకుంటారని అన్నారు.ఈ సందర్భంగా ముస్లిం సోదరులకు ఎమ్మెల్యే శుభాకాంక్షలు తెలియజేయగా, ముస్లిం సోదరులు ఎమ్మెల్యేకు స్వీటు తినిపించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రజలకు సైబర్ నేరాలపై అవగాహన



**ఇల్లంతకుంట నవంబర్: 11 (మన వార్త ప్రతినిధి బొంగోని రాజు)** రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలం లోని రామోజీపేట గ్రామంలో సైబర్ నేరాలపై అవగాహన ఏర్పాటు రోజు రోజుకు పెరిగిపోతున్న సైబర్ నేరాలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి వుండేందుకే గ్రామాల్లో సమావేశాలను ఏర్పాటు చేసినట్లు ఎస్సై కే శ్రీకాంత్ గౌడ్ అన్నారు రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ సూచనల మేరకు మండలంలోని రామోజీపేట గ్రామంలో మీకోసం ప్రోగ్రాం కార్యక్రమంలో భాగంగా ముఖ్య అతిథిగా వచ్చిన సిరిసిల్ల రూరల్ సీఐ మొగిలి మాట్లాడుతూ గంజాయి సైబర్ నేరాల మీద యువతకు అవగాహన కల్పించి ట్రాఫిక్ నియమ నిబంధనలు 100 డయల్ మీద మూఢ నమ్మకాలు పై గ్రామ ప్రజలకు అవగాహన కల్పించారు ఈ సమావేశంలో గ్రామస్తులు పోలీస్ కానిస్టేబుళ్లు తదితరులు ఇరువురు పాల్గొన్నారు.

## మైనారిటీ కళాశాలలో జాతీయ విద్యా దినోత్సవ వేడుకలకు ముఖ్యఅతిథిగా పాల్గొన్న పరకాల శాసనసభ్యులు



**నడికుడ, నవంబర్11 (మన వార్త ప్రతినిధి శనిగరపు రమేష్)** దామెర మండలం ఓగ్లాపూర్ గ్రామంలోని %ాదీ×ు% నందు గల మైనారిటీ పాఠశాల మరియు కళాశాలలో అబుకలాం ఆజాద్ జన్మదినాన్ని పురస్కరంచుకుని జాతీయ విద్యాదినోత్సవం మరియు మైనారిటీ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి పాల్గొన్నారు. అనంతరం పాఠశాల ఆవరణలో మొక్కలను నాటారు. ఈ సందర్భంగా ఆజాద్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ నాటి పిల్లలు దేశానికి రేపటి పౌరులు,పిల్లలు మహనీయుడైనటువంటి అబుల్ కలాం ఆజాద్ గారి జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలని,మొదటి విద్యా శాఖమంత్రిగా వారు చేసిన సేవల్ని మరిచిపోకుండా స్పూర్తిని తీసుకొని జీవితంలో ఎదగాలని తెలిపారు.ముస్లిం సమాజం నుండి అబ్దుల్ కలాం ఆజాద్ దేశానికి చాలా సేవలు చేశారని,పిల్లలు కూడా ఆ స్థాయిలో ఎదగాలని,తల్లి దండ్రులను,పెద్దలను,గురువులను గౌరవించాలని తెలిపారు.చదువుతో పాటు ఆటపాటలతో రాణించాలని కోరారు,పాఠశాల చక్కగా నడుస్తున్నందుకు సంతోషాన్ని వ్యక్తపరిచారు.రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ హాస్టల్స్, గురుకుల పాఠశాలల్లో డైట్ %ు% కాస్మోటిక్ చార్జీలను పెంపు చేసిందని తెలిపారు. విద్యార్థినీ విద్యార్థులకు బలవర్ధకమైన పౌష్టికాహానాన్ని అందించడమే తమ ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు.విద్యార్థుల సమగ్రాభివృద్ధికి పటిష్ట చర్యలు,మెనూ ప్రకారం విద్యార్థులకు రుచికరమైన పౌష్టికాహారం,ప్రతి విద్యార్థి విద్యా ప్రమాణాలు పెంపొందించేందుకు ప్రణాళికాబద్ధంగా చర్యలు చేపట్టామని తెలిపారు.ఈ కార్యక్రమంలో సైలని బాబా దర్గా పీఠాధిపతి, జనాబ్ సైలని బాబ పాఠశాల మరియు కళాశాల ప్రిన్సిపాల్ రమేష్ లాల్ హట్కర్,తదితరులు పాల్గొన్నారు.

## విద్య అభివృద్ధికి మౌలానా అబుల్ కలాం చేసిన కృషి ఎనలేనిది




**-కల్వకుర్తి మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం,**
**నవంబర్ 11 మన వార్త ప్రతినిధి**

దేశ తొలి విద్యాశాఖ మంత్రిగా విద్యాభివృద్ధికి స్వాతంత్ర్య సమరయోధుడు,భారతరత్న మౌలానా అబుల్ కలాం ఆజాద్ చేసిన కృషి ఎనలేనిదని కల్వకుర్తి మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం,పట్టణ మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్,లు పేర్కొన్నారు.సోమవారం మైనారిటి వెల్ఫేర్ డే తోపాటు జాతీయ విద్యా దినోత్సవం సందర్భంగా కల్వకుర్తి పట్టణంలోని మైనార్టీ బాలికల గురుకుల పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమానికి మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం,బృంగి ఆనంద్ కుమార్,ముఖ్యఅతిథులుగా హాజరై దేశ తొలి విద్యాశాఖ మంత్రి మౌలానా అబుల్ కలాం ఆజాద్ దేశానికి చేసిన సేవలను గుర్తు చేసుకుని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్ విద్యా అభివృద్ధికి ఎంతో కృషి చేశారని అన్నారు. ప్రభుత్వం అందిస్తున్న అవకాశాలను గురుకుల పాఠశాల విద్యార్థులు చక్కగా అందిపుచ్చుకొని భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు.అంతకంటే ముందు పాఠశాల ఆవరణలో విద్యార్థులు ఏర్పాటు చేసిన ఆర్ట్ గ్యాలరీను ముఖ్యఅతిథులు వీక్షించారు. అనంతరం చదువులో ఉన్నత ప్రదర్శన కనబరిచిన విద్యార్థులకు ప్రిన్సిపాల్ కిరణ్మయి బహుమతులు ప్రధానం చేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ షాహేద్,పిఏసిఎస్ చైర్మన్ జనార్దన్ రెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్లు షానవాజ్ ఖాన్,షేక్ ఏజాస్, గోరటి శ్రీనివాసులు, కోఆర్డినేటర్ రూపరాణి,కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి,మైనార్టీ నాయకులు మసూద్, రేష్మాబేగం,రెహానాబేగం,తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేపై అభిమానం చాటిన గురుకుల విద్యార్థులు



**శంకరపట్నం,నవంబర్ 11 (మనవార్త ప్రతినిధి నేరెళ్ల సంతోష్)** తిమ్మాపూర్ లోని జ్యోతీరావు పూలే గురుకుల పాఠశాల విద్యార్థినీవిద్యార్థులు మానకొండూర్ శాసన సభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణపై తమ అభిమానాన్ని చాటుకున్నారు. తిమ్మాపూర్ గురుకుల పాఠశాలలో నెలకొన్న సమస్యలన్నింటినీ ఎమ్మెల్యే తీర్చడమే వారి అభిమానానికి కారణం.గురుకుల పాఠశాలలో నెలకొన్న సమస్యలను పరిష్కరించడమే కాకుండా విద్యార్థులకు అవసరమైన వసతులు కల్పించడంతో ఎమ్మెల్యే సార్ అనే ఆంగ్ల అక్షరాల మాదిరిగా విద్యార్థులు ఏకరూపు దుస్తువులతో కూర్చొని తమ అభిమానాన్ని అక్షరాల రూపంలో చాటుకున్నారు. మానకొండూర్ ఎమ్మెల్యేగా ఎన్నికైన అనంతరం డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ గురుకులాలపై ప్రత్యేక దృష్టి సారించారు.అందులో భాగంగానే తిమ్మాపూర్ గురుకుల పాఠశాలపై ప్రత్యేక శ్రద్ధ చూపించారు.తొలిసారిగా పాఠశాలను సందర్శించినప్పుడు దృష్టికి తీసుకు వచ్చిన సమస్యలన్నింటిని తీర్చారు. పాఠశాల ఆవరణలో పాడుబడ్డ బావిని పూడ్చివేయించారు.పాఠశాల ప్రాంగణంలోని పిచ్చిమొక్కలు,ముళ్ల చెట్లను తొలగించారు.మొరం పోయించి రోడ్డు బాగు చేయించారు.పాఠశాలను సుందరంగా తీర్చిదిద్దారు. ఇటీవల గురుకుల పాఠశాలలో జిల్లాస్థాయి స్పోర్ట్స్ మీట్ నిర్వహణకు ప్రత్యేక చొరవ చూపడంతో పాటు పాఠశాలకు అదనపు వసతులు సమకూర్చారు.దీంతో విద్యార్థులు, ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## ఘనంగా మౌలానా అబుల్ కలాం జయంతి వేడుకలు..




...నా అబుల్ కలాం ఆజాద్ జయంతిని పురస్కరించుకొని ములుగు జిల్లా మైనార్టీ గురుకుల కళాశాల వెంకటాపూర్ మండలంలో జాతీయ విద్యా దినోత్సవం సందర్భంగా ములుగు జిల్లా తెలంగాణ స్టేట్ మైనారిటీ ఎంప్లాయీస్ అసోసియేషన్ (%ుూవీజుూూ%)ఆధ్వర్యంలో కళాశాల ప్రిన్సిపాల్ వందన అధ్యక్షతన జాతీయ విద్యా దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ములుగు జిల్లా గ్రంథాలయ చైర్మన్ రవిచంద్ర, తెలంగాణ స్టేట్ మైనార్టీ ఎంప్లాయిస్ సర్వీస్ అసోసియేషన్ రాష్ట కార్యదర్శి మహమ్మద్ సర్వర్ అహ్మద్ లు మాట్లాడుతూ భారతదేశానికి మొట్టమొదటి విద్యాశాఖ మంత్రిగా పనిచేసిన అబుల్ కలాం ఆజాద్ పుట్టినరోజు సందర్భంగా జాతీయ విద్యా దినోత్సవం జరుపుకోవడం ఎంతో అభినందనీయమని మౌలానా అబుల్ కలాం ఆజాద్ మొట్టమొదటి విద్యాశాఖ మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత విద్య పట్ల ప్రత్యేక శ్రద్ధ తో ఎన్నో విద్యాసంస్థలను ఐఐటి వంటి ప్రముఖ విద్యాసంస్థలను స్థాపించి సాంకేతిక విద్యకు ఎక్కువగా ప్రాధాన్యత ఇవ్వడం వల్ల భారతదేశం ఎంతో అభివృద్ధి చెందిందని తెలిపారు. అనంతరం మైనార్టీ గురుకులం అధ్యాపకులకు మేమెంటో, శాలువలతో టీఎస్ మిస్స ఆధ్వర్యంలో ఘన సన్మానించారు.ఈ కార్యక్రమంలో జిల్లా మైనార్టీ వెల్ఫేర్ల ఆఫీసర్ సిహెచ్ రవీందర్ రెడ్డి, రేణుక దేవి, కలాం ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి కొండపర్తి సదానందం, టీఎస్ మెస్సజిల్లా ప్రధాన కార్యదర్శి ఎం డి మార్బుల్ పాషా, మైనార్టీ గురుకులం అధ్యాపకులు, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## పత్తి కొనుగోళ్లు యదావిధి..




**జమ్మికుంట, నవంబర్ 11( మన వార్త ప్రతినిధి):** సిసిఐ జిన్నింగ్ మిల్లులకు విధించిన కఠిన నిబంధనలకు తెలంగాణ రాష్ట్ర కాటన్ అసోసియేషన్ అధ్యక్షులు ఆదేశాల మేరకు జమ్మికుంట కాటన్ వ్యాపారస్తుల కోరిక మేరకు సిసిఐ, పత్తి మార్కెట్ యార్డులో ప్రైవేట్ జెండా మిల్లులో పెద్ద పత్తి కొనుగోల్లను సోమవారం నిలిపివేశారు. రైతుల సంక్షేమం ప్రాధాన్యతల దృష్ట్యా వ్యవసాయ మార్కెటింగ్ శాఖ సంచాలకుల ఆధ్వర్యంలో సిసిఐ సిఎండి లలిత్ కుమార్ గుప్తా రాష్ట్ర కాటన్ జర్నీ మిల్లుల సంఘం అధ్యక్షులు ప్రధాన కార్యదర్శులు ఇతర సభ్యులతో మార్కెటింగ్ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదేశాల మేరకు సమావేశం ఏర్పాటు చేసి చర్చలు జరిపారు. ఈ సమావేశంలో సీసీఐ ద్వారా కనీస మద్దతు ధరకు పత్తి కొనుగోలు పై జిన్నింగ్ మిల్లర్ల అభ్యంతరాలను చర్చించి పరిష్కరించారు. కావున రాష్ట్రంలో పత్తి మార్కెట్లో మరి సీసీ కొనుగోలు కేంద్రాల వద్ద యధావిధిగా కొనుగోలు జరుగుతాయి కావున రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని రైతులు వారి దగ్గర ఉన్న సీసీ కొనుగోలు కేంద్రాల వద్ద పండించిన పత్తి పంటను నేరుగా అమ్ముకోవచ్చని వ్యవసాయ మార్కెట్ శాఖ ప్రకటన తెలిపింది. చర్చలు సఫలం అయినందున నవంబర్ 12 మంగళవారం నుండి పత్తి కొనుగోలు మార్కెట్ యార్డు నందు ,జిన్నింగ్ మిల్లుల వద్ద ప్రైవేట్ కొనుగోళ్లు, సీసీఐ కొనుగోళ్లు యాదవిదిగా జరుగుతాయని మార్కెట్ కార్యదర్శి మల్లేశం ఒక ప్రకటనలో తెలిపారు.కావున రైతులు,,పత్తి ఖరీదు వ్యాపారస్తులకు, అర్తి వ్యాపారస్థులకు, గుమస్తాలకు, హమాలీ, దాడువై కార్మికులకు, మార్కెట్ వినియోగదారులకు గమనించాలని కోరారు.